క్లుప్తంగా

చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలి

సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ చైతన్య కుమారి

నిడుముక్కల(తాడికొండ): చిరుధాన్యాలను ఆహారంలో చేర్చడం ద్వారా మధుమేహం, ఊబకాయం, రక్తహీనత వంటి వ్యాధులను నివారించవచ్చని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎస్ చైతన్య కుమారి అన్నారు. భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో చిరుధాన్యాలతో విలువ జోడింపు ఉత్పత్తుల తయారీపై 5 రోజుల పాటు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సీ మహిళలకు చిరుధాన్యాలను ఉపయోగించి వివిధ ఆహార పదార్థాలను తయారు చేసే విధానాన్ని వివరించారు. గ్రామీణ మహిళలలో చిరుధాన్యాల ప్రాముఖ్యత వినియోగం ద్వారా వారిలో పోషణ స్థాయిని పెంపొందించి జీవనశైలి వ్యాధులను అరికట్టడమే సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో దత్తత గ్రామ కో ఆర్డినేటర్ డాక్టర్ ధనశ్రీ, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్ వైజర్ బి కృష్ణ కుమారి, బోధనా సిబ్బంది ప్రొఫెసర్ డాక్టర్ బిల్కిస్, డాక్టర్ జి.నిర్మాలాదేవి, డాక్టర్ ఎ.పూర్ణిమ, అంగన్‌వాడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక ఎలుకల మందు పంపిణీ



తాడేపల్లిరూరల్: రూరల్ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో బుధవారం సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌సీ ఏడీఏ హైమావతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి వేసిన రైతులకు ఉచితంగా బ్రోమోడయోలిన్ ఎలుకల మందును అందజేస్తున్నామని, రైతులందరూ సామూహికంగా ఒక రోజు ఎలుక బొరియలలో పెట్టడం వలన ఎలుకలను నిర్మూలించుకోవచ్చని సూచించారు. రైతులు ఎలు బొరియలను గుర్తించి, మందు పొట్లాలు కట్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రెడ్డి, తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, వీహెచ్ఏ శాంతిశ్రీ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల మండల పరిధిలో....

మండల పరిధిలోని పెరుకలపూడి గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి విచ్చేసి గ్రామంలో వరి పంట వేసిన రైతులందరికీ బ్రోమోడయోలిన్ ఎలుకల మందును ఉచితంగా అందజేస్తున్నామన్నారు. రైతులందరూ ఒకే రోజు తమ వరి పంట పొలాల్లో ఎలుకల బొరియలను గుర్తించి ఈ మందును పెడితే ఎలుకలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో పి. రామాంజనేయులు, సర్పంచ్ గంపల గంగాధర్, వ్యవసాయ అధికారి పి. శిరీష, ఎఇవో ఎ. రమేష్, గ్రామ వ్యవసాయ అధికారి డి.వంశీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థలోని చిరు వ్యాపారులకు మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అండగా నిలబడుతూ వారి వ్యాపారాభివృద్ధికి రిక్షా బండి, టిఫిన్ బండ్లను బుధవారం వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జెసియస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు చేతుల మీదుగాఅందజేశారు. పలువురు అద్దె బళ్లకు అద్దెలు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికివచ్చిందని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి వారి వ్యాపారాభివృద్ధికి సహాయపడే విధంగా తన సొంత ఖర్చులతో ఐదు టిఫిన్ బండ్లు, ఒక రిక్షా బండిని తయా రు చేయించి అందజేశారని తెలిపారు.

మంగళగిరి: పేదల ఉపాధికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) చేయూతనిచ్చారు. నగర పరిధిలోని ఆత్మకూరు జగనన్న కాలనీకి చెందిన వడ్లపూడి శ్రీనివాసరావు, వీరబోయిన శంకర్‌లు ఆకుకూరలు, తినుబండారాలు గ్రామాలలో తిరిగి విక్రయించుకుని జీవనం సాగిస్తున్నారు. రిక్షా బండ్లు లేకపోవడంతో వ్యాపారం చేసుకోలేక పోతున్నామని స్థానిక నాయకులకు తెలపగా నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెండు రిక్షా బండ్లను తన స్వంత నిధులతో తయారు చేయించారు.

ఆరోగ్యానికి రక్ష - జగనన్న సురక్ష

- ఇంటి ముంగిటికే అన్ని వైద్య సేవలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మంగళగిరి: ప్రజల ఆరోగ్యానికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లే స్థాయికి తీసుకెళితే రాజశేఖర్‌రెడ్డి కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేసి ప్రజల ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యాన్ని తీసుకువచ్చి పేదలకు అందించడం అభినందనీయమని ప్రజలు కొనియాడుతున్నారు. ప్రతి ఇంటిని ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టి ఇంటి గడప వద్దనే ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజలకు ఒక్క రూపాయి భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షపై రోగులు సంతోషంగా వైద్య సేవలందుకుంటున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో ప్రతి ఇంటి వైద్యబందం వెళ్లి ప్రతి మనిషి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వారి వైద్య సేవలందించే లక్ష్యంగా కొనసాగుతుండగా జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వార్డు గ్రామ, వార్డు స్థాయిలో ఇళ్ల వద్దనే వైద్య పరీక్షలు నిర్వహించడంతో ఉచితంగా మందులు చేయడం గతంలో ఎన్నడూ జరగలేదని జగనన్న ఆరోగ్య రక్ష అనేది వైద్య సేవలందించడంలో ఓ బృహత్తర కార్యక్రమమని ప్రజలు కొనియాడుతున్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలందించేందుకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వసతుల కల్పనతో యూపీహెచ్‌సీలు అందుబాటులోకి రాగా కొత్తగా జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటి వద్దనే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తుండడంతో తమకు ఆసుపత్రులకు వెళ్లే అవసరం లేకపోవడంతో రవాణా ఖర్చులతో పాటు మందులు ఖర్చులు ఆదా అవుతాయని వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక రోగులు ఆనందపడుతున్నారు. ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యం అందిస్తుండడంతో ప్రజల నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు, స్పెషలిష్ట్ వైద్య సేవలు, మందులు, కంటి పరీక్షలు, కళ్ళద్దాలు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్య ఆసరాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు కురగల్లు, ఇందిరానగర్‌లలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించగా మరో 8 వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లలో నిర్వహించనున్నారు.

వృద్ధులమంతా రుణ పడి ఉంటాం



బడిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్షలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్‌కు మందులు ఇచ్చారు. ఇదివరకు షుగర్ పరీక్షలుకు కూడా చార్జీలు పెట్టుకుని మంగళగిరి వెళితే రవాణా ఖర్చులతో పాటు వైద్య ఖర్చులు రూ.200కు పైగా అయ్యేది. ఊరిలోనే పరీక్షలు నిర్వహించి మాలాంటి వృద్ధులకు మందులు అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి మేమంతా అండగా ఉంటాం.

– దానబోయిన కోటేశ్వరమ్మ కురగల్లు మంగళగిరి మండలం

ఆరోగ్యానికి రక్ష కల్పించారు



ఏదైనా జబ్బు చేస్తే పరీక్షలు చేయించుకోవాలని పట్టణానికి వెళితే డబ్బులు ఖర్చుతో రెండు మూడు రోజులు తిరగాలి. కూలి చేసుకునే మాలాంటి పేద వాళ్ళకు కూలికి పోకుండా ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఖర్చు చేయాలంటే ఎంతో భారంతో కూడిన పని. ఇప్పుడు బడిలో పెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో క్యాంపు పెట్టి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం మాలాంటి పేదలకు వరం. జగనన్నకు ప్రజలంతా అండగా నిలవాలి.

–కురగంటి కపావతి, కురగల్లు, మంగళగిరి మండలం

ఇదొక బృహత్తర కార్యక్రమం



జగనన్న ఆరోగ్య సురక్ష అనేది ఓ బృహత్తర కార్యక్రమం. పేదలకు ఇలాగా గతంలో ఎన్నడూ ప్రభుత్వం వైద్య సేవలందించ లేదు. ప్రభుత్వాసుపత్రి అంటేనే భయపడే రోజుల నుంచి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎంతో బాగా చూడడంతో పాటు అన్ని రకాల పరీక్షలు చేసి మందులు ఇస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయం.

-బి.చెంగమ్మ ద్వారకానగర్ మంగళగిరి

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు



పరీక్షలు చేస్తున్న ఆరోగ్యసిబ్బంది

ఫిరంగిపురం: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఫిరంగిపురం పీహెచ్‌సీ సెక్టార్ వైద్యురాలు పి. ఎస్తేరు రాణి అన్నారు. మండల కేంద్రంతోపాటు, వేములూరిపాడు, తక్కెళ్లపాడు, గరుడాచల పాలెం, శిరంగిపాలెం, రేపూడి గ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్షకు సంబంధించి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. ఇంటిలోని వారి అనారోగ్య విషయాలు తెలుసుకుని వాటిని యాప్‌లో అప్‌లోడు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి పరీక్షలు చేసి శిబిరం ఏరోజు నిర్ణయిస్తారో ఆ తేదీకి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్ అందజేస్తున్నట్లు వివరించారు.

నేడు జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరం

ఫిరంగిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం నిర్వహించనున్నట్లు డాక్టర్ ఎస్తేరురాణి తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు శిబిరం నిర్వహిస్తామని చెప్పారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

మేడికొండూరు: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం ప్రజలనుంచి మంచి స్పందన వస్తుందని వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని మంగళగిరిపాడు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కత్తెర సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు ఇంటి వద్దే అందించేలా చేయడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయాల్లో గతంలో ఎన్నడూ జరగని విధంగా రూ. కోట్లు వెచ్చించి అన్ని విభాగాల వైద్యులను అందుబాటులో ఉంచి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడంతో ఎంతోమేలు చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రబ్బాని, ఎంపీపీ మన్నవ స్వప్నరాజేష్, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, అబ్బాస్, షేక్ షరీఫ్, బాలస్వామి, వైద్య అధికారి డాక్టర్ అనురూప్, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు, యానిమేటర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యానికి భరోసా

నెక్కల్లు, మోతడక జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఏర్పడిందనేందుకు ఇంటికే వైద్యులు వచ్చి సేవలందిస్తున్న విధానమే నిదర్శనమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తాడికొండ మండలం మోతడక, తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంత సంపద ఉన్నా ఆరోగ్య విషయంలో అయిన వాళ్లు కూడా చూపలేని శ్రద్ధను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై చూపుతున్నారని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానంలో ఉండాలనేదే జగనన్న ఆశయమని, అందుకోసం జగనన్న ఆరోగ్య సురక్షా వంటి బృహత్తర పథకాన్ని ప్రవేశ పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా 10072 సచివాలయాల్లో 10574 క్యాంపులను ప్రజల కోసం ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తున్నారన్నారు.

దేశంలో ఏ పార్టీ, ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డ నుంచి ఆకస్మికంగా చనిపోయిన వారి వరకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయే పాలన అందిస్తున్నారన్నారు. 14 సంవత్సరాల పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు గాలికొదిలి నిలువు దోపిడీ చేసినందునే నేడు జైలు ఊచలు లెక్కబెడుతున్నాడని, బాబు చేసిన అవినీతి, నేరాలకు ఆయనను జీవితాంతం శిక్ష వేసినా పరిహారం ఉండదన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కళ్లజోళ్లు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు.

రెండోరోజుకు చేరిన సీపీఎం పాదయాత్ర

తాడేపల్లిరూరల్ : సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర బుధవారం రెండవ రోజుకు చేరుకుంది. తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్ నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర తెల్లక్వారీ మీదుగా రామయ్య కాలనీ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాదయాత్ర బృందం నాయకులు పాశం రామారావు మాట్లాడుతూ తమ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోందని, ప్రధానంగా రైల్వే స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారిని పట్టాలు ఇవ్వాలని వినతి పత్రాలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం.రవి, వై. నేతాజీ, పాదయాత్ర బృందం నాయకులు ఎం.సూర్యారావు, బూరగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెంగయ్య, రాజధాని నాయకులు పాల్గొన్నారు.

చిలువూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షల కార్యక్రమంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ, ఎంపీడీవో కుసుమ శ్రీదేవిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధిలేని మండలంగా దుగ్గిరాల ఉండేవిధంగా అందరూ కృషి చేయాలన్నారు. దుగ్గిరాల ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్నామని, క్షయ వ్యాధి ఉన్నట్లు అనుమానం ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, ఈ పరీక్షలు ఉచితంగా చేసి, మందులు కూడా ఉచితంగా అదజేస్తామని తెలిపారు. క్షయ వ్యాధి గ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా, మందులు క్రమం తప్పకుండా వాడడం ద్వారా ఈ వ్యాధి నుండి బయటపడవచ్చని సూచించారు. తెనాలి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ అమరావతి యస్‌బీఐ సర్కిల్ వారు క్షయ వ్యాధి గ్రస్తులకు గత 5 నెలల నుంచి పౌష్టికాహారం అందజేస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దు గ్గిరాల మండల వైద్యాధికారి డాక్టర్ సి. ఇందిర, పంచాయితీసెక్రటరి కె. లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వి. రజనీకాంత్, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బారావు, అనీల్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఫిరంగిపురం: పేకాట ఆడుతున్న వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ చల్లా కిషోర్ తెలిపారు. స్థానిక ఎస్టీకాలనీలోని ముళ్ల పొదల్లో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారినుంచి రూ. ఏడువేల నూటపది రూపాయలు స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు.

ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన జేసీ



నెక్కల్లులో జగనన్న రోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న జేసీ రాజకుమారి

నెక్కల్లు(తాడికొండ): తాడికొండ మండలం నెక్కల్లు గ్రామంలో కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షల నిమిత్తం విచ్చేసిన పలువురిని అడిగి వైద్య పరీక్షలు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరోగ్య సురక్షా కార్యక్ర మంలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు పరీక్షలు అనంతరం పరికరాలను చెత్తబుట్టలో వేయాలని, ఎక్కడా అపరిశుభ్రంగా ఉండకూడదని సూచించారు. అనంతరం అంగన్ వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహారాన్ని పరిశీలించి రుచి చూసి వారికి కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దుర్గాభాయి, తహసీల్దార్ కళ్యాణి, ఎంపీడీవో శ్రీమన్నారాయణ, పలువురు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న దుగ్గిరాల ఎంపీపీ, జెడ్పీటీసీలు



చిలువూరులో నిర్వహించిన సురక్ష శిబిరం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల చిలువూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి దుగ్గిరాల ఎంపీపీ, దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరికొత్త వ్యవస్థాపక పాలనకు నాంది పలికిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మహాయజ్ఞంలా ఆంధ్రప్రదేశ్‌లో 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంతకు ముందు ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో చేపట్టలేదని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇంటివద్దకు వైద్యులు వచ్చి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారని, అనంతరం మన గ్రామంలో మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో జ్వరం వచ్చినా ప్రైవేట్ ఆసుపత్రికి పరిగెత్తే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ప్రభుత్వ ఆసుపత్రిలో నాడు నేడు కార్యక్రమం చేపట్టి మెరుగైన వసతులతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో మండలస్థాయిలో ఉచితంగా చేస్తున్నారని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు మహిళల్లో వచ్చే అనారోగ్య కారణాలను తెలుసుకునేందుకు వారి ఇంటివద్దకే డాక్టర్లు పంపి సమస్యలను గుర్తిస్తున్నారని, ఇంటి దగ్గర ఆ సమస్యలు పరిష్కారం కాకపోతే గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులతో ప్రత్యేక వైద్య బృందం పరీక్షించి వైద్యం అందజేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, సర్పంచ్ మాణిక్యం, ఇఓపిఆర్‌డి పి. శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్, వైద్యులు ప్రభాకర్, శివ, కె.తాజుద్దీన్, ఇందిర, సుకన్య, వి.వి. కర్ణ, ఐసీడీయస్ సూపర్‌వైజర్ ఎం. వాణి, పంచాయితీ కార్యదర్శి లక్ష్మి, అనూష, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గెలుపుతోనే సంక్షేమం, అభివృద్ధి

- సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- తాడికొండలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



మాట్లాడుతున్న సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

తాడికొండ: రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమం వెల్లివిరియాలంటే సీఎంగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ప్రభంజన విజయంతో గెలిపించుకోవాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం తాడికొండ షిర్డీసాయి బాబా కల్యాణ మండపంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎంగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాలుగున్నరేళ్ళలో పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమం పేదవాడి ఇంటి దారిపట్టిందనేందుకు ఒక్క రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ నగదు పేదల ఖాతాల్లోకి మళ్లించడమే ఉదాహరణ అన్నారు. పారదర్శకంగా జరుగుతున్న ఏపీ పాలన రాష్ట్రానికే కాదు దేశానికి, ఇతర దేశాలకు కూడా రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. నేడు ఏపీ వైపు ప్రపంచం తొంగి చూసేలా పాలన కొనసాగుతుందని, అందుకు కరోనా కష్ట సమయంలోనూ గత 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధే నిదర్శనమన్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటిలోని అందరి అవసరాలకు తగినట్లుగా సంక్షేమ పథకాలను చేరవేసిన జగనన్న పాలన పదే పదే రావా లని ప్రజలు కోరుకుంటున్నారనేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఆదరణే నిదర్శనమన్నారు. ప్రతి పేద వాడి జీవితం ఆరోగ్యకరంగా కొనసాగేందుకు ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా పథకం ప్రజలకు మరుజన్మను ప్రసాదించేలా సేవలందిస్తుందని కొనియాడారు. గతంలో ప్రభుత్వాసుపత్రులకు వెళితే సైతం పట్టించుకోని పరిస్థితులు ఉండేవని, కానీ నేడు అసుపత్రులు విడిచి నిపుణులైన వైద్యులు ఇళ్ల వద్దకే వచ్చి వైద్య సేవలు అందించే పరిస్థితులు వచ్చాయంటే దానికి జగనన్న పారదర్శక పాలనే అన్నారు.

వ్యవసాయంతో పాటు వైద్య, విద్యా, సంక్షేమ రంగాలను పరుగులు పెట్టిస్తున్న జగనన్న పాలన కావాలని ఏపీ ప్రజలు ఎదురు చూస్తున్నారని రాబో యే ఎన్నికల్లో ప్రజల అభిమానం మెండుగా కురిపించి 175/175 సీట్లలో వైఎస్సార్ సీపీకి ప్రభంజనమైన విజయాన్ని చేకూర్చడం ఖాయమన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పేదవాడికి అవసరమైన ఒక్క సంక్షేమ పథకమైనా అందించాడేమో వెనక్కి తిరిగి ఆలోచించుకోవాలన్నారు. స్కీము లు, స్కాములతో నిలువు దోపిడీ చేసిన బాబుకు అవినీతి కేసుల్లో బెయిల్ రావడం ఏమో కానీ జీవిత కాలనానికి సరిపడా శిక్షలు పడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజినీ, జడ్పీటీసీ సభ్యురాలు గుడిమెట్ల జ్యోతి, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, యార్డు వైస్ చైర్మన్ బోయపాటి సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ళ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తోకల నరసింహారావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బార్‌లో రౌడీషీటర్ల హల్‌చల్

మద్యం బాబులను బెదిరించి డబ్బులు లాక్కుని పరార్

మంగళగిరి: నగర పరిధిలోని యర్రబాలెం పెనుమాక మధ్యగల బార్ అండ్ రెస్టారెంట్‌లో రౌడీషీటర్లు హల్‌చల్ చేసి డబ్బులు దోచుకున్న ఘటన చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. యర్రబాలెం, పెనుమాక మధ్య కల తేజా బార్ రెస్టారెంట్ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో అల్తాఫ్ అతని స్నేహితులు ఇద్దరు మద్యం సేవిస్తున్నారు. అదే సమయంలో యర్రబాలెంకు చెందిన రౌడీషీటర్లు రామ్ లక్ష్మణ్ అనే సోదరులు బార్‌కు వెళ్లి అల్తాఫ్ టేబుల్ పక్కనే కూర్చున్నారు. అనంతరం మద్యం సేవించి అల్తాఫ్ అతని స్నేహితులతో గొడవకు దిగి వారిని బెదిరించి అల్తాఫ్ వద్ద వున్న రూ.9500 లాక్కుని పారిపోయారు. అల్తాఫ్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిమజ్జనానికి సిద్ధమవుతున్న ఉండవల్లి వినాయకుడు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి
- భారీ అన్నదాన కార్యక్రమం
- నేడు లడ్డూ వేలం



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఉండవల్లి రెడ్ల రామమందిరం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనానికి కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం ఉండవల్లికి చెందిన తమ్మా సుబ్బారెడ్డి, సామ్రాజ్యమ్మ దంపతులు యజ్ఞం నిర్వహించి 5 వేల మందికి తీర్థ ప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనానికి సిద్ధమవడంతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎంటిఎంసి అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు దంటు బాలాజీరెడ్డి, కళ్లం సాంబిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు. గురువారం సాయంత్రం 6 గంటలకు నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు.